# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

*పత్రికా ప్రకటన-1* *తేది. 10-11-2014*

*భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రి మౌలానా అబ్దుల్ కలాం అజాద్ పుట్టిన రోజైన నవంబర్ 11మ మైనారిటీ సంక్షేమ దినముగా జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశమంతా ఈ రోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరపుకుంటుండగా తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ దినంగా జరుపుకుంటున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. భారత దేశ రాజ్యాంగంలో రాసుకున్నట్లు అసలు సిసలైన లౌకిక స్పూర్తికి తెలంగాణ ప్రాంతం నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలో ముస్లింలు, క్రిష్టియన్లు, సిక్కులు, జైనులు, బుద్దిస్టులు, పార్శీలు నివసిస్తున్నారని వారందరి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రిప్రకటించారు. మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ కు బడ్జెట్ లో రూ. 1034 కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. మైనారిటీలకు వారి జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో వివిధ రంగాలలో సుప్రసిద్దులైన సుల్తాన్ సలా ఉద్దీన్ ఓవైసి (దివంగత పార్లమెంట్ సభ్యుడు), సయ్యద్ లతీఫ్ ఉద్దీన్ ఖాద్రీ (ఉర్దూ జర్నలిస్టు), అబీద్ అలీ ఖాన్ (ఉర్దూ జర్నలిస్టు), మక్దూమ్ మొయినుద్దీన్ (కార్మిక నాయకుడు), జస్టీస్ సర్దార్ అలీ ఖాన్, సయ్యద్ ముఖసిర్షా (శాసన మండలి మాజీ చైర్మన్), హఫీజ్ అబూ యూసఫ్ (శాసన మండలి మాజీ డిప్యూటి చైర్మన్), బాను తహీరా సయిద్ (ఉర్దూ కవి) తదితరులను ఘనంగా స్మరించుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. వారి పేర్లు చరిత్రలో చిరస్మరణీయంగా ఉండేందుకు, వారి స్పూర్తి భావి తరాలకు అందేందుకు కృషి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఉర్దూను రెండవ అధికార భాషగా అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.*

---

సిపిఆర్ఓ టు సిఎం.